# అధికార యంత్రాంగం విఫలం వల్లే ఇళ్లలోకి వరదనీరు

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మాజీ ఎంపి ఎపి జితెందర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 7 ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరడం, కాలనీలు వరద నీటిలో మునగడం వంటి సంఘటనలకు ప్రధాన కారణం అధికార యంత్రాంగం వైఫల్యమేనని మాజీ ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎపి జితెందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయన లోతట్టు ప్రాంతాలను వరద తాకిడికి గురైన కాలనీలను ఆయన శుక్రవారం సందర్శించారు. ముంపు ప్రాంతాలైన భగీరథ కాలనీ, బికె రెడ్డి కాలనీ, శివశక్తినగర్, రామయ్యబౌలి, ఎర్రగుంట చెరువు ప్రాంతాలను ఆయన సందర్శించారు. శివశక్తినగర్‌లో నీట మునిగిన ఇళ్లను చూసి అధికారుల నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కుర్విణిశెట్టి కాలనీలో నీట మునిగిన ఇళ్లను సందర్శించి వారికి భోజన సౌకర్యం కల్పించారు.


లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తున్న మాజీ ఎంపి ఎపి జితెందర్‌రెడ్డి

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# సబ్బండవర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికే దిక్సూచి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి


మున్సిపల్ వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** ఎనిమిదేళ్ల లో ఏళ్ల తెలంగాణ పల్లెల స్వరూపం మారిపోయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామీణ వృత్తి కార్మికులు బలపడ్డారని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ తో మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాయని సబ్సిడీ గొర్రె పిల్లలతో గొల్ల కురుమలు బలపడ్డారని తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు, రైతు భీమా, సాగునీరు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు పథకాలు వ్యవసాయానికి ఊతమిచ్చాయని ఆయన అన్నారు. ఒక్కొక్క రంగాన్ని ప్రణాళిక బద్ధంగా తెలంగాణలో అభివృద్ధి చేస్తున్నామని సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ దేశంలో నెంబర్ వన్ నిలిచిందిని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. దేశంలోనే ఏబీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు తెలంగాణ దరిదాపుల్లో కూడా లేవని అన్నారు. తెలంగాణ లో అమలువుతున్న ఏ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో లేవని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వ పథకాలు దేశానికి దిక్సూచిగా మారుతున్నాయని తెలిపారు. అనంతరం మత్స్యకార భవన నిర్మాణ స్థలం ఎస్సీ, బీసీ, డిగ్రీ కళాశాల, వ్యవసాయ కళాశాల భవనాల స్థలాలు పరిశీలించిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ డి.లక్ష్మయ్య, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, కౌన్సిలర్లు నందిమల్ల భువనేశ్వరి, జంపన్న, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాలను పరిశీలిస్తున్న మంత్రి, తహసిల్దార్

# తెలంగాణలాగే దేశమంతటా అభివృద్ధి

- కెసిఆర్ బిఆర్ఎస్ లక్ష్యం అదే
- పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు
- రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా అభివృద్ధి జరిగిందో అదే మాదిరిగా దేశమంతటా అభివృద్ధి జరగాలన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని పనిచేసే ప్రభుత్వానికే అందరు అండగా ఉండాలని ఆయన కోరారు. దేశంలో అరాచక పాలన సాగిస్తున్న బిజెపిని ఎదుర్కొనే సత్తా ఒక్క కెసిఆర్‌కు మాత్రమే ఉందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం తాము కష్టపడి పనిచేస్తుంటే కొన్ని మతతత్వ శక్తులు మతఘర్షణలు సృష్టించాలని ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని న్యూటౌన్‌లో ఉన్న టిఆర్ఎస్ కార్యాలయంలో మంత్రి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. బిజెపి జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మల్లెపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో యాదగిరి, సత్యనారాయణ, పెంటయ్య, కృష్ణయ్య సహా 100 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిజెపి సర్కార్ అదాని, అంబానీలకు దోచిపెట్టడమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. అభివృద్ధిని పక్కన బెట్టి మతం పేరిట ప్రజలను రెచ్చగొట్టే బిజెపిని బంగాళాఖాతంలో పాతరేయాలన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

జిల్లా కేంద్రంలో కొందరు మత ఘర్షణలకు ప్రయత్నిస్తున్నారని ఎలాంటి ఘర్షణలు లేకుండా చూస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు కట్టా రవికిషన్‌రెడ్డి, రామ్‌లక్ష్మణ్, అంజాద్, పాషా, ప్రశాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -I పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**నారాయణపేట, అక్టోబరు 7, ప్రభాతవార్త :** అక్టోబర్ 16న నారాయణపేట జిల్లాలో నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరీక్షల నిర్వహణపై జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ దాదాపు పది సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న గ్రూప్ -1 పరీక్షల నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 2184 మంది విద్యార్థులు గ్రూప్ -1 పరీక్షలు రాయనున్నారని ఇందుకోసం జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలను టిఎస్‌పిఎస్‌సి ద్వారా గుర్తించినట్లు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగునీరు, ఫ్యాన్, సరైన విద్యుత్ దీపాలు అన్ని పరీక్ష కేంద్రాల్లో ఉండే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. ఎక్కడైనా ఏమైనా లేనిఎడల వెంటనే ఏర్పాటు చేసుకోవాలని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆదేశించారు. పరీక్ష రోజున పరీక్ష కేంద్రాల ఆవరణలో 144 సెక్షన్ అమలుతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్‌శాఖ తరపున బందోబస్తు, గార్డు ఏర్పాటు, మహిళలను తనిఖీ చేయడానికి ప్రతి సెంటరుకు మహిళా పోలీసులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు కనీసం ఒక మీటరు దూరంలో కూర్చునే విధంగా చూడాలని చిన్నపిల్లల బెంచీల స్థానంలో వేరే బెంచీలు పెట్టాలని ఆదేశించారు. అవసరమైతే రూమ్‌ల సంఖ్య పెంచాలని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా కరోనాతో వస్తే వారికి పరీక్ష వేరుగా రాయించడానికి ప్రతి సెంటరులో ఒక అదనపు గదిని ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో డిజిటల్ గడియారాలు, సెల్‌ఫోన్ లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వెంట తీసుకురావడానికి వీలు లేదని తెలియజేశారు. ఎవరైనా బ్యాగులు, ఎలక్ట్రానిక్ వస్తువులు తెచ్చిన కడల వాటిని పకడ్బందీగా తనిఖీ చేయాలని వాటిని టోకన్లు ఇచ్చి వేరే గదిలో భద్రపరిచి పరీక్ష అనంతరం తిరిగి ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడలు ఏమైనా లేకుంటే మరమ్మతులు చేయించుకోవాలన్నారు. ప్రశ్నా పత్రాలు సిసి టివిల పర్యవేక్షణలోనే తెరిచే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. 20 శాతం అదనంగా ఇన్విజిలేటర్లను నియమించి వాటికి సరైన శిక్షణ, విధి విధానాలు నేర్పించాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌లను ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని, సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రథమ చికిత్స, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, వైద్యాధికారిని ఆదేశించారు. పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అధికారులు ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా వ్యవహరించినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. జూమ్ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ పద్మజారాణి, జిల్లా అధికారులు,అన్నిసెంటర్ల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పోడు భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- సర్వేని మొబైల్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయాలని పంచాయతీ సెక్రెటరీలు, బీట్ ఆఫీసర్లకు ఆదేశం
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**అచ్చంపేట అర్బన్,అక్టోబరు 7 ప్రభాతవార్త :** అచ్చంపేటలోని అటవిశాఖ కార్యాలయంలో గల చౌసిన్నా హాల్‌లో పోడు భూముల సర్వేపై ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీట్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రెటరీలు ఒక కమిటీగా ఏర్పడి క్షేత్రస్థాయి లో పర్యటించి గిరిజనులు చేసుకుంటున్న పోడు భూములపై సర్వేచేసి నివేదికను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే పంచాయతీ సెక్రెటరీలు, బీట్ ఆఫీసర్ల మొబైల్‌లో ఈ ప్రత్యేకమైన యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ మొబైల్ యాప్‌లో ఏ విధమైన సమాచారం ఎలా నింపాలో పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకోవాలని, అవసరమైతే మరోసారి నివృత్తి చేసుకోవాలని, తప్పులు మాత్రం చేయవద్దని సూచించారు. ఈ సర్వేను రేపటి నుండే ప్రారంభించాలని ఆదేశించారు. ఇచ్చిన గడువులోగా సర్వే పూర్తిచేసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అటవి శాఖ అధికారి రోహిత్ గోపిడి, ఎఫ్‌డిఓ కొల్లాపూర్ నవీన్‌రెడ్డి, బీట్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, ఫారెస్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్


హాజరైన అధికారులు

# రహదారుల అధికారులపై ప్రభుత్వానికి కలెక్టర్ ఫిర్యాదు

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 7 ప్రభాతవార్త :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికిని విధులలో అందుబాటులో లేకపోవడం కారణంగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి రహదారులు ఈఈ, డీఈలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ఇంజనీరింగ్ అధికారులు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉండాలని ఆదేశించినప్పటికి ఆర్అండ్‌బి, జాతీయ రహదారుల అధికారులు లేకపోవడం, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నిర్వహించిన సమీక్ష సమావేశానికి డుమ్మా కొట్టడం, శుక్రవారం కూడా అందుబాటులో లేని కారణంగా సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ ఇన్ చీఫ్‌కు ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ వెంకట్రావు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో శుక్రవారం కలెక్టర్ మహబూబ్‌నగర్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో పర్యటించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు అబ్దుల్ ఖాదర్ దర్గా, మేనక టాకీస్ తదితర ప్రాంతాలలో పూడుకుపోయిన కల్వర్టులను తక్షణమే పునరుద్ధరించాలని ఆయన ఆదేశించారు. నాళాలు, మురికి కాలువలలో చెత్తా, చెదారం అడ్డుపడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎర్రగుంట అలుగుపారి లోతట్టు ప్రాంతాలలోని కొన్ని ఇళ్లకు నీరు వస్తున్నాయని సమాచారంతో ప్రత్యక్షంగా కలెక్టర్ అక్కడికి వెళ్లి అధికారులతో సమీక్షించారు. గణేష్‌నగర్, వల్లభ్‌నగర్, గోల్‌మజీద్, పాత పాలమూరు తదితర ప్రాంతాలలో నీరు నిలిచిపోకుండా నేరుగా ఎర్రగుంట నుండి ఇమామ్‌సాబ్ గుట్టకు వెళ్లేందుకు సులభంగా ఉంటుందన్నారు. వెంటనే కల్వర్టులను శుభ్రం చేయాలని, పునరుద్ధరించాలని కోరారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఇంజనీర్ సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.


లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్


మురికి నీటి కల్వర్టును పర్యవేక్షిస్తున్న కలెక్టర్

# రైతులకు మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలి

- చెరువు కట్టను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి
- ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి

**పెద్దమందడి, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం గత రెండు రోజుల క్రితం కురిసన భారీ వర్షాలకు మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామం ఊర చెరువు కట్ట తెగిపోయి రైతులు, మత్స్యకారులు భారీగా నష్టపోయారని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి చిన్నారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేవారు. శుక్రవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి తెగిపోయిన చెరువు కట్టను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే ప్రభుత్వం, అధికారులు బలహీన చెరువులను గుర్తించి మరమ్మత్తులు చేపట్టి ఉంటే ఇంత బారీ నష్టం జరిగేది కాదన్నారు. చెరువు ఆయకట్టు కింద 100 ఎకరాలలో వరి చేలు మునిగిపోయాయని, వరద నీళ్లు వెళ్లిన తరువాత కూడా పంట పొలాల్లో ఇసుక మెట్ల తొలగించడం రైతులకు చాలా ఇబ్బంది కరం అన్నారు. సకాలంలో చెరువులపై అధికారులు దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకొని ఉంటే ఇంత నష్టం జరిగేది కాదన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు, మత్స్యకారులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించి, వరి చేనులో పేరుకుపోయిన ఇసుక మెట్లను ప్రభుత్వమే తొలగించాలన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గట్టు మన్నెం, కురుమూర్తి, నరసింహారెడ్డి, వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.


తెగిపోయిన చెరువు నుండి బయటికి వెళ్తున్న నీటిలో నుండి జారీ బయటకు వచ్చిన బారీ చేపను పట్టుకున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి


తెగిపోయిన ఊర చెరువుకట్టను పరిశీలిస్తున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

# ఘనంగా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధ్యాప ఆనంద్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**వెల్దండ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ధ్యాప ఆనంద్‌రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామంలో శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ధ్యాప ఆనంద్‌రెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సర్పంచ్‌లు రాంచంద్రారెడ్డి, అంజినాయక్, అంజయ్య, ఎంపీటీసీలు గుత్తి వెంకటయ్య, రాములు, జ్యోతి నిరంజన్, ఉప సర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్, నాయకులు అలీ, నిరంజన్, తిర్మల్‌రావు, నర్సింహ్మా, భీమయ్యగౌడ్, జంగిలి యాదగిరి, వీరారెడ్డి, కృష్ణనాయక్, శ్రీనుతో పాటు ఉన్నారు.


ధ్యాప ఆనంద్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతుల కోసం రూ. 100 కోట్లు విడుదల

- ఉత్తర్వులను జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 7 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ పట్టణం లోని లోతట్టు ప్రాంతాలు సహా పలుచోట్ల రోడ్లు, డ్రైనేజీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకుపోయారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎంకు వివరించారు. వర్షాల వల్ల పట్టణంలో ఏర్పడిన నష్టాన్ని ముఖ్యమంత్రికి నివేదించారు. వెంటనే స్పందించిన సీఎం కెసిఆర్ పట్టణంలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతుల కోసం రూ. 100 కోట్ల నిధులను విడుదల చేశారు. ఈమేరకు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రూ. 100 కోట్ల నిధులను విడుదల చేస్తూ జీఓ ఆర్టీ నంబర్ 689 జారీ చేసింది. మహబూబ్‌నగర్ పట్టణ ప్రజల సమస్యను తీర్చేందుకు అడిగిన వెంటనే రూ. 100 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పనులు ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మహబూబ్‌నగర్ పట్టణాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.



# ఐటీశాఖ మంత్రిని కలిసిన ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి

**కల్వకుర్తి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** ప్రగతి భవన్‌లో ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికకు సమయం ఆసన్నమవుతున్న తరుణంలో ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలను ప్రచారానికి సిద్ధం కావాలని ఆయన సూచించారు. ప్రణాళికతో ముందుకు సాగి మునుగోడు టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు పునాదులు వేయాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు.


ఐటీ శాఖ మంత్రితో ఎమ్మెల్సీ కసిరెడ్డి, ఎంపీ రాములు

## కబడ్డీ పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం

**పెబ్బేరు రూరల్, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని బునాదిపురం గ్రామంలో దసరా పండుగ సందర్భంగా జరిగిన కబడ్డీ పోటీలలో గెలుపొం దిన జట్లకు ప్రథమ బహుమతిగా 8,016లు తెరాస యువ నాయకుడు వనం మల్లేష్ యాదవ్ అందజేశారు. విన్నర్ వీఎర్ రైడర్స్,



బహుమతులు అందుకుంటున్న కబడ్డీ విజేతలు

రన్నర్స్ గా భార్గవ్ రాయల్స్ నిలిచాయి. ఈ కార్యక్రమంలో కబడ్డీ ప్లేయర్స్ అందరికి జెర్సీ దాత సర్పంచ్ వనం గోవిందమ్మ రాములు యాదవ్, బెస్ట్ రైడర్ డిఫెండర్ 3,016 లు దాత ఎస్.బాలరాజు యాదవ్, రెండో ప్రైజ్ దాత 5,016 లు వి.రఘు, మౌలానా, యాదగిరి, కర్ణాకర్, పెద్ద రాములు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ప్లాట్ల హద్దులు చూపేదాకా ఉద్యమం ఆగదు

### - సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్

**అమరచింత, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఇండ్లులేని పేదలకు పట్టాలిచ్చి 25 ఏండ్లు గడుస్తున్న ప్రభుత్వం లబ్ధిదారులకు ప్లాట్ల హద్దులు చూపడం లేదని ప్రభుత్వం పేదలకు ప్లాట్ల హద్దులు చూపేదాకా ఉద్యమం కొనసాగుతుందని సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్ అన్నారు. శుక్ర



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకులు బి.వెంకటేష్

వారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని దుంపాయికుంట సర్వే నెంబర్ 586-87 ప్రభుత్వ భూమి పేదలు గుడిసెలు వేసుకొని గుడిసెల పోరాటం 31వ రోజు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లులేని పేదలు గత నెల రోజులుగా హద్దులు చూపాలని పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వం స్పందించకుంటే పట్టాలు పొందిన లబ్ధిదారులు పునాదులు వేసుకొని లబ్ధిదారులే ఇండ్లు కట్టుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, మక్తల్ ఎమ్మెల్యే ఇండ్లులేని పేదలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తేనిచో పట్టాలు పొందిన లబ్ధిదారులతో కలిసి ఆందోళన ఉదృతం చేస్తామని ఆయన తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి జీఎస్ గోపి, ఎస్.అజయ్, ఆర్ఎన్ రమేష్, బుచ్చన్న, ఎస్.రాజు, శ్యాంసుందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

**రాజాపూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మండలంలోని చెన్నవెల్లి గ్రామానికి చెందిన పిట్టల చంద్రయ్య (76) అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన టిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి వెంటనే స్పందించి సంతాపం ప్రకటించి, అంత్యక్రియల ఖర్చుల



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

నిమిత్తం రూ. 5 వేలు యువసేన నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ శేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల రాములు, గ్రామ యూత్ అధ్యక్షులు అచ్యుత్‌రెడ్డి, ఎర్రకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల బాబు, శగల చంద్రయ్య, వెంకటయ్య, గ్రామస్తులు, తెరాస నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి అంత్యక్రియలకు కుర్వనరసింహ్మా ఆర్థికసహాయం

**దేవరకద్ర రూరల్,అక్టోబరు 07 ప్రభాతవార్త:** దేవరకద్రలో శుక్రవారం మృతిచెందిన కురుమూర్తి అంత్యక్రియలకు స్థానికుడు కుర్వనరసింహ్మా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్థానిక బోయవాడలో కురుమూర్తి అనే యువకుడు ఆరోగ్యం క్షీణించి మృతిచెందాడు. మృతుడి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఆతని అంత్యక్రియలకు తమ వంతు ధర్మంగా



అంత్యక్రియలకు ఆర్థికసహాయం అందజేస్తున్న నరసింహ్మా

నరసింహ్మా రూ.4వేల ఆర్థికసహాయాన్ని మృతుడి బందువులకు అందజేశారు. నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుండంతో నరసింహ్మాను అందరూ అభినందిస్తున్నారు.

## భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలి

**మక్తల్,అక్టోబరు 7 ప్రభాతవార్త :** గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అప్పులు చేసి శ్రమకోర్చి రైతులకు పండించిన పంటలు పత్తి, కంది, మిరప, ఆముదం, జొన్న మొదలగు పంటలు వర్షం కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయని తెలుగుదేశం పార్టీ పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల పంట



వర్షాలకు నీటమునిగిన పత్తిపంట

నష్టాలను ధృవీకరించి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించాలని అన్నారు. చేతికొచ్చిన పంట కళ్లముందే వర్షం వలన నాశనం అయిపోయిందన్నారు. పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**జడ్చర్ల, అక్టోబరు 7, ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు సాయినగర్ కాలనీకి చెందిన డ్రైవర్ చెన్నయ్య శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. తక్షణ సహాయంగా రూ. 5



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

వేలు పంపగా నగదును వార్డు కౌన్సిలర్ సతీష్ ముదిరాజ్, ముడా డైరెక్టర్ బాద్మి రవిశంకర్, మృతుడి భార్యకు అందజేశారు. కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంటేశ్వరస్వామి జాతర సందర్బంగా టెంకాయల, మిఠాయిల షాపులకు వేలం

**కెటిదొడ్డి,అక్టోబరు 7 ప్రభాతవార్త :** శ్రీశ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. టెంకాయల వేలం (5,85,000) ఐదు లక్షల ఎనబై ఐదు వేలకు యరిగెర నాగరాజుగౌడ్ దక్కించుకున్నారు. మిఠాయి దుకాణం (3,00,000) మూడు లక్షల రూపాయలకు ఇడుపునూరు మనోజ్‌కుమార్ సొంతం చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో దేవాలయ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరి, ఈఓ పురెందర్‌కుమార్, సర్పంచ్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ రంగస్వామి, శ్రీను, గ్రామపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## అలరించిన ద్విగుణిత అష్టావధానం

**మహబూబ్‌నగర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** శ్రీ కళామంజరి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గల శ్రీ లక్ష్మి హయగ్రీవస్వామి దేవాలయంలో నిర్వహించిన ద్విగుణిత అష్టావధానం ఆహుతులను అలరించింది. గురువారం పద్మశ్రీ డా. ఆశావాది ప్రకాశరావు, డా. మంకాల రామచంద్రుడు మైత్రి సంస్మరణ సందర్భంగా నిర్వహించిన ఈ అవధాన కార్యక్రమానికి అవధాన కళానిధి, శతావధాని ఆముదాల మురళి అష్టావధానిగా విచ్చేసి పృచ్ఛకులు సంధించిన ప్రశ్నలకు చక్కనైన సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి బండారి రమేష్ మాట్లాడుతూ డా. మంకాల రామచంద్రుడి నిర్వహణలో ఆశావాది ప్రకాశరావు అవధానాలను చాలా చక్కగా నిర్వహించేవారన్నారు. అంతేకాదు ఆశావాది పుస్తకాలను కూడా వెలువరించామన్నారు. ఠాగూర్ హైస్కూల్ అధినేత ఎన్.కె. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీ కళామంజరి సంస్థ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో డా. మంకాల రామచంద్రుడు అనేక కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఆయన వారసత్వాన్ని సంస్థ కార్యదర్శి మంకాల రామచంద్రుడు అనేక కార్యక్రమాలను నిర్వహించారన్నారు. ఆయన వారసత్వాన్ని సంస్థ కార్దయర్శి మంకాల లక్ష్మి మానస నిర్వహించాలని కోరారు. మరో అతిథి అనంతపురం జిల్లా ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆశావాది శశాంకమౌళి మాట్లాడుతూ డా.మ ంకాల రామచంద్రుడు తమ తండ్రి అయిన డా. ఆశావాది ప్రకాశరావు మీద సాధికారికమైన పరిశోధన చేశారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ అవధానాలు జరిగిన ఆశావాది ప్రకాశరావును రామచంద్రుడు పాల్గొనేటట్లు చేశారన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఏలూరి యంగన్న మాట్లాడుతూ ఏ కళ అయినా ప్రజల కోసమేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శతావధానాలను నిర్వహించిన ఆశావాది



ద్విగుణిత అష్టావధానంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రకాశరావు వారసత్వాన్ని కొనసాగిస్తున్న ఆయన శిష్యుడు ఆముదాల మురళి సదా అభినందనీయమన్నారు. ఒక్క తెలుగు సాహిత్యానికే పరిమితమైన అవధానం ప్రపంచంలో ఏ భాషకు లేదన్నారు. అది తెలుగువారి అదృష్టమన్నారు. అనంతరం జరిగిన అవధానంలో నిషిద్ధాక్షరిలో అన్నమరాజు ప్రభాకరరావు, బోరెల్లిహర్ష, సమస్యలో డా. నాయకంటి నరసింహశర్మ, నల్లాన్ చక్రవర్తుల సాహిత్, దత్తపదిలో ఆశావాది శశాంకమౌళి, పులి జమున, వర్ణనలో డా. భీంపల్లి శ్రీకాంత్, మంకాల లక్ష్మిమానస, ఆశువులో అగ్గనూరి వెంకటరెడ్డి, వెన్నెల సత్యం, పురాణ పఠనంలో డా. మల్లిపూడి రవిచంద్ర, కొడిచర్ల అమేయవర్షి, న్యస్తాక్షరిలో చుక్కాయపల్లె శ్రీదేవి, కెవిఎన్ ఆచార్యులు పాల్గొన్నారు. కాగా దండిబొట్ల దత్తాత్రేయ, సాకేత ప్రవీణ్‌లు అప్రస్తుత ప్రసంగం చేశారు. పాల్గొన్న పృచ్ఛకులందరికి శాలువా, మెమెంటెలతో నిర్వాహకులు సన్మానించారు. అంతకు ముందు నాట్యమయూరి వైదేహి శిష్యబృందం టంగుటూరి సాయిశ్రియ, సుంకవల్లి యశస్వినిలు చేసిన స్వాగత నృత్యం అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో శ్రీ కళామంజరి ప్రధాన కార్యదర్శి మంకాల లక్ష్మి మానస, దేవాలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి..

### - కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రాజన్న

**అమరచింత, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా చెరుకు పండిస్తున్న చెరుకు రైతులకు కృష్ణవేణి చెరుకు యాజమాన్యం చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రాజన్న యాజమాన్యిన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో జిల్లా ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చెరుకు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులకు మిగులుతుందని ఆశపడి రైతులు రైతులు చెరుకు పంటలు పండిస్తే చెరుకు రైతులను మోసం చేయడానికి పూనుకుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



చెరుకు రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.రాజన్న

చెరుకు పండించిన రైతులకు క్వింటాలుకు రూ.5,500 ఇవ్వాలని కోత కూలీలు, ఎరువుల ధర పెరగడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతులకు సబ్సిడీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 8న కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ దగ్గర మహాధర్నా ఏర్పాటు చేశామని ఈ ధర్నాకు ఉమ్మడి జిల్లా చెరుకు రైతులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెరుకు రైతు సంఘం ఉమ్మడి కార్యదర్శి నారాయణ, ఆంజనేయులు, డి.మహిందర్, వెంకటేశ్వర రెడ్డి, సంజీవ రెడ్డి, చంద్రసేనా రెడ్డి, జోన్ అధ్యక్షుడు బి.రాజుతోపాటు చెరుకు రైతులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో రాహుల్‌గాంధీ జోడోపాదయాత్రపై ప్రచారవ్యూహసమావేశం

### ఏఐసిసి అధికారప్రతినిధి నదీమ్‌జావెద్, అధికార ప్రతినిధి రమణిల సమావేశంలో జియంఆర్

**దేవరకద్ర రూరల్, అక్టోబరు 07 ప్రభాతవార్త:** దేవరకద్రలో జరుగు కాంగ్రేస్ ఛీఫ్,ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీజోడోపాదయాత్రకు సంబందించి శుక్రవారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన ఆ పార్టీ ప్రచారవ్యూహం సమావేశంలో పార్టీ అగ్రనేతలతో టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి (జియంఆర్) సమావేశమ య్యారు. దీనికి గాను ఇదివరకే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ యంపి మల్లు రవితో కలసి ఆ పార్టీ టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి (జియంఆర్), సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్‌లు రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. ఈ నెల 26 తర్వాత రాహుల్‌గాంధీ జోడోయాత్ర నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడవల్లూర్ గ్రామం వద్ద తెలంగాణలో ప్రవేశనుంది. ఆ తర్వాత అక్కడి నుండి రాహుల్‌గాంధీ మక్తల్ మీదుగా దేవరకద్రకు రానున్నారు. దీనికి గాను కార్యాచరణను రూపొందించడానికి గాంధీభవన్‌లో జరిగిన ఆ పార్టీ ప్రచారవ్యూహం సమావేశాన్ని నిర్వహించారు.



కాంగ్రేస్ పార్టీ అగ్రనేతలతో సమావేశమైన మధుసూధన్‌రెడ్డి

ఈ సమావేశానికి ఏఐసిసి అధికార ప్రతినిధి,మీడియా ప్రచార కమిటీ కార్యదర్శి వి.రమణితో పాటు ఏఐసిసి అధికారప్రతినిధి నదీమ్‌జావెద్, ఏఐసిసి అధికార ప్రతినిధి అతుల్‌లుండే,జాతీయ కోఆర్డినేటర్ అను క్షుంమన్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, మాజీ విప్ ఈరవత్రి అనిల్, టీపీసీసీ సోషల్‌మీడియా కమిటీ చైర్మెన్ మన్నెసతీష్ తదితరులు హాజరైనట్లు టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి తెలిపారు.

## దివ్యాంగునిపై దాడి చేసిన సర్పంచ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

### -వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నగేష్‌గౌడ్

**మక్తల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పరిధిలోని పుల్పోనిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాసులును తక్షణమే అరెస్టు చేయాలని ఆయనను పదవి నుంచి తొలగించాలని వికలాంగుల రాజ్యాధికార ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నరేష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన దివ్యాంగుడు కృష్ణయ్యకు రెండు కాళ్లు లేవు. ఆయన పూర్తిగా వికలాంగుడు. బ్రతుకు భారమై ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులలో తాను పనిచేసే జీవనం సాగించేవాడు. ఈక్రమంలో తాను పనిచేసిన ఈజిఎస్ పనులకు సంబంధించిన డబ్బులు ఇవ్వాలని అడిగితే ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు బండ బూతులు తిట్టి కాలితో తన్నారు. అధికార మతంతో, కండకావరం ఎక్కి ఒక దివ్యాంగుడు అనే సానుభూతి లేకుండా తిట్టి,కొట్టడం క్షమించరాని నేరం అన్నారు. 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం ఐపిసి సెక్షన్ 92/ఎ ప్రకారం తక్షణమే అరెస్టు చేయాలని కృష్ణయ్యపై జరిగిన దాడిని యూట్యూబ్‌లో వైరల్ అవుతున్నాయి. వీటిని పోలీసులు సుమోటోగా స్వీకరించి 92/ఎ కింద తక్షణమే అరెస్టు చేసి తగిన శిక్షపడే విధంగా పోలీసులు సహకరించాలని డిమాండ్ చేశారు. దేశంలో వికలాంగుల పట్ల తరచూ దాడులు జరుగుతూనే ఉన్నాయని చట్టం ఉన్న అమలు కావడం లేదన్నారు.

## మహిళ హక్కులు, రక్షణకై పోరాడుదాం

**మక్తల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా మహిళల హక్కులు హరించబడుతున్నాయి. హక్కుల రక్షణకై పోరాడుదామని పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు కె. రమ అన్నారు. 2022 అక్టోబర్ 8,9 తేదీల్లో నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర 7వ మహాసభలను విజయవంతం చేయాలని శుక్రవారం భగత్‌సింగ్ భవన్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు కె.రమ, పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సౌజన్య, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కోటకొండ ఎంపిటిసి సభ్యురాలు సునిత, జిల్లా నాయకురాలు మంజుల పాల్గొన్నారు. పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు కె.రమ మాట్లాడుతూ నేడు అమలులో ఉన్న పితృస్వామిక కుటుంబ వ్యవస్థలో పురుషుడు యజమాని కాగా స్త్రీ పరాదీనగా బతుకుతుందన్నారు. పసిపిల్లల నుండి పెద్దవారిపైన అత్యాచారాలు జరుగుతున్నాయి. భేటీ పడావో, భేటీ బచావో అనే నినాదంగానే మిగిలిపోయిందన్నారు. సమాజంలో ఉన్న రుగ్మతలు విడనాడాలని ప్రగతిశీల మహిళా సంఘం పోరాటాన్ని




మాట్లాడుతున్న పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు కె. రమ

నిర్వహిస్తున్నది. అందులో భాగంగా 2022 అక్టోబర్ 8,9 తేదీలలో సంఘం 7వ రాష్ట్ర మహాసభలు నారాయణపేటలో జరుపుకుంటుందన్నారు. రెండు రోజులపాటు జరిగే మహాసభలలో మొదటి రోజు ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభలకు సామాజిక కార్యకర్త దేవి, చందన, చక్రవర్తి శాస్త్రవేత్త, సిసిఎంబి హైదరాబాద్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము, పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు విజయ, జిల్లా అధ్యక్షులు శారద, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశినాథ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అన్నదానం అనాధల ఆకలి తీర్చింది

### -బీఎస్పీ నాయకులు రాయపల్లి కిష్టారం మల్లేష్‌గౌడ్

**రాజాపూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** అన్నదానం అనాధల ఆకలి తీర్చిందని రాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కిష్టారం మల్లేష్‌గౌడ్ పేర్కొన్నారు. రాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కిష్టారం సరోజనమ్మ కుమారుడు రాయపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ కిష్టారం రమేష్‌గౌడ్ 4వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం కుటుంబ సభ్యులు జడ్చర్లలోని శ్రీ సత్తేశ్వర సేవాశ్రమంలో అనాధలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాయపల్లి గ్రామానికి ఎన్నో సేవలందించిన స్వర్గీయ కిష్టారం రమేష్‌గౌడ్ తమను వదిలి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా తన జ్ఞాపకాలు తమ మదిలో ఎప్పటికి గుర్తుకొస్తున్నాయని, తాను లేనిలోటు తీరనిదని అతని సోదరులు కిష్టారం ఉదేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్‌లు బాధాతప్త హృదయాలతో పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమంలో నవీన్‌గౌడ్, ఎన్. అరవింద్‌గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న ఉదేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్

## వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలి

### - వాల్మీకి సంఘం అధ్యక్షుడు హర్షవెంకటేష్

**అమరచింత, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** రామాయణం సృష్టికర్త శ్రీవాల్మీకి జయంతి వేడుకలను మండలంలో వాల్మీకి సోదరులు వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని వాల్మీకి సంఘం అధ్యక్షుడు హర్ష వెంకటేష్ శుక్రవారం తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని సెలువు దినంగా ప్రకటించాలని. వాల్మీకి విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పెట్టాలని ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రభుత్వం వీఆర్‌ఏ లకు పేస్కేలు అమలు చేయాలి



తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్‌ఏ ల 75వ రోజు సమ్మె

**అమరచింత, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వీఆర్‌ఏ లకు అసెంబ్లీలో పేస్కేలు అమలు చేయాలని అమరచింత మండల వీఆర్‌ఏ ల అధ్యక్షుడు మహిమూద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న 75వ రోజు సమ్మెళభాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్‌ఏ లకు ఇచ్చిన హామీ అమలు చేయాలని గత 75 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీఆర్‌ఏ ల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ లు మునిస్వామి, రవి కుమార్, నారాయణ, వెంకటన్న, గాయిత్రి శ్రీను, విష్ణు, మహిమూద్, హన్మంతు, ఆశన్న, చంద్రకళ, వీఆర్‌ఏ లు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు బాలత్రిపుర సుందరి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్,అక్టోబరు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఈదమ్మ బాలయ్య శుక్రవారం ఆకస్మికంగా మరణించారు. విషయాన్ని తెలుసుకున్న బిజెపి నేత బాలత్రిపుర సుందరి (బిటిఎస్) రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు డబ్బ్యు. నర్సింలు, ఓబిసి జిల్లా నాయకులు అల్లెమధు, బిజెవైఎం మండల అధ్యక్షులు ఆదిత్య, గిరి, పవన్‌కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ల చెరువుకు చైర్మన్ ప్రత్యేక పూజలు



మొగుళ్ల చెరువు వద్ద గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**భూత్పూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ఇటీవల మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భూత్పూర్ పరిసర ప్రాంతాలలో ఉన్న ఊరచెరువు, కతాలఖాన్ చెరువులు నిండి అలుగులు పారడంతో భూత్పూర్ పెద్ద చెరువు మొగుళ్ల చెరువు నుండి అలుగు పారడంతో శుక్రవారం ఉదయం మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, జిల్లా మత్స్య సహకార సంఘం పర్సన్ ఇంఛార్జి మానెమోని సత్యనారాయణ నేతృత్వంలో నాయకులు అలుగు వద్దకు చేరుకుని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దళితరత్న బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, సత్తిర్ సురేష్‌గౌడ్, ఆటో మండి వెంకటయ్య, సత్తూరు రాకేష్‌గౌడ్, సత్తూరు వెంకటేష్‌గౌడ్, గడ్డం డీలర్ నర్సింహులు, నర్సింహ, నిజాం, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ మంత్రి సబితను కలిసిన ఉపాధ్యాయ సంఘం నేతలు

**భూత్పూర్,అక్టోబరు 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని హైదరాబాద్‌లో శుక్రవారం భూత్పూర్ మండలం తాటికొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పిఆర్‌టియు అసోసియేట్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్ ఇతర సంఘం సభ్యులు కలిసి దసరా



పుస్తకాన్ని ఆవిష్కరించిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. లెక్చరర్ శ్రీనివాస్‌రెడ్డి రాసిన దివ్యాంగ విద్యార్థుల కోసం లిచించిన ప్రత్యేక విద్య అనే పుస్తకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు రాజశేఖర్‌గౌడ్ తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



1985-86 10వ తరగతి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

**శ్రీరంగాపురం,అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల 1985-86 10వ తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శుక్రవారం నిర్వహించుకున్నారు. ముందుగా మృతి చెందిన అప్పటి ఉపాధ్యాయులు, విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఉపాధ్యాయులు రాఘవాచారి, కృష్ణయ్య, ధర్మారెడ్డి, సూర్యనారాయణలకు శాలువా పూలమాలతో సన్మానం చేశారు. కార్యక్రమానికి పూర్వ విద్యార్థి జయంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. పలువురు ఆనాటి విద్యార్థులు మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను మరచిపోకుండా వారిని గౌరవించడం మన బాధ్యతగా భావించి సత్కరించామన్నారు. వాళ్ల 10వతరగతి పూర్తి అయి దాదాపు 36 సంవత్సరాలు అవుతుందని ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నామన్నారు. అనంతరం అప్పటి విద్యార్థులు తమ అనుభవాలను సమ్మేళనంలో నెమరు వేసుకున్నారు. వివిధ రంగాలలో తమ స్నేహితులు మంచి హోదాలో ఉండడం కొందరు స్వయం ఉపాధిలో మరికొందరు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పాఠశాల ఆవరణంలో ఒకే చోట కలుసుకొని, పాత జ్ఞాపకాలను నుమరువేసుకున్నారు ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, బాలస్వామి, బేబీరాణి, లక్ష్మి, రాధారాణి, సౌజన్య, భూపతి నాయుడు, రాములు నాయుడు, ప్రభాకర్ రెడ్డి, దేవయ్య, చెన్నయ్య, శేఖర్, రామచంద్రయ్య, ఈశ్వరయ్య, మద్దిలేటి, ఖదీర్, రాజశేఖర్, దేవోజి రావు, రాంగాచారి, కృష్ణయ్య, రవీందర్ గౌడ్,సతీష్ శెట్టి, శంకర్, మన్నెం, ఆయా కార్యక్రమాల్లో అప్పటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### - తహసీల్దార్ చంద్రశేఖర్



వాగును పరిశీలిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

**వెల్దండ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని భైరాపూర్ గ్రామ సమీపంలో గల ఎగువ నుంచి వాగు ఉధృతంగా సాగుతున్నందున వెల్దండ-చారకొండ రహదారిపై గల భైరాపూర్ వాగు ఉధృతంగా పారుతుండటంతో ప్రజలు అటు, ఇటు రాకపోకలు మానుకోవాలని, తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ దార్లకుమార్‌కు సూచించారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పాత ఇండ్లలో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలన్నారు. ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అమ్మవారి లడ్డును కైవసం చేసుకున్న, టీఆర్ఎస్ జిల్లా నేత రవీందర్‌రావు



అమ్మవారి లడ్డుతో టీఆర్ఎస్ జిల్లా నేత రవీందర్‌రావు

**వెల్దండ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో దసరా పర్వదినాలను పురస్కరించుకొని ప్రతిష్ఠించిన అమ్మవారి నిమజ్జనం గురువారం రాత్రి కన్నుల విందుగా భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి లడ్డును వేలం పాట నిర్వహించగా గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నేత పొనుగోటి రవీందర్‌రావు రూ.1,09,116లకు దక్కించుకున్నారు. అదే విధంగా అమ్మవారి చీరను గ్రామానికి చెందిన పోలేమోని నిరంజన్ వేలం పాటలో దక్కించుకున్నారు. వేలం పాటలో లడ్డు, చీరలు దక్కించుకున్న వారిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం...
### - టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేశమల్ల కృష్ణ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేశమల్ల కృష్ణ అన్నారు. వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరి కుప్పల శివలీలకు రూ.16వేలు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం కేశమల్ల కృష్ణ అందించారు. కార్యక్రమంలో రాజు, ఆంజనేయులు, వెంకటేష్, సుధాకర్, రాములు, రమేష్, శ్రీను, మహేష్, శ్రీశైలం, మోహన్‌తో పాటు ఉన్నారు.

## తెగిన కేఎల్ఐ కాల్వ... నీట మునిగిన పంటలు..



తెగిన కేఎల్ఐ కాల్వ వద్ద పరిశీలిస్తున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

**కల్వకుర్తి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం కుర్మిద్ధ గ్రామంలో గురువారం రాత్రి కేఎల్ఐ కాల్వ కట్ట తెగిపోవడంతో వందల ఎకరాల పొలాలు నీట మునిగాయి. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ శుక్రవారం తెగిన కాల్వ కట్ట ప్రాంతాన్ని, నీట మునిగిన పంటలను పరిశీలించారు. తెగిన కేఎల్ఐ కాల్వకు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని కేఎల్ఐ అధికారులు, స్థానిక తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. పంట మునిగిపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కుర్మిద్ధ మాజీ సర్పంచ్ పుట్ట శేఖర్, వార్డు సభ్యులు బాలస్వామి, శేఖర్‌గౌడ్, ఆంజనేయులు, శివకుమార్‌గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గ్రూప్ -1 పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలి
### - జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్. వెంకట్రావు



సమావేశానికి హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 7 ప్రభాతవార్త :** ఈనెల 16న నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్షలను పూర్తి పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. గ్రూప్ -1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం ఆయన రెవెన్యూ సమావేశ మందిరంలో పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులు, లైజన్ అధికారులు, సహాయ లైజన్ అధికారులు, రూట్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా భావించే గ్రూప్ -1 సర్వీస్ పరీక్షలకు ఎలాంటి ఇబ్బ ందులు లేకుండా,పద్ధతి ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ పరీక్షల విధులకు నియమించబడిన అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో గ్రూప్ -1 పరీక్షలకు 34 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 16న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు పరీక్ష ఉంటుందని, పరీక్ష కేంద్రాలన్నింటిని ఇదివరకే జిల్లా సీనియర్ అధికారులు తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. అయినప్పటికి లైజన్ అధికారులు, సహాయ లైజన్ అధికారులు మరోసారి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష కేంద్రాలలో అవసరమైన కుర్చీలు, బెంచీలు తదితర ఏర్పాట్లను సరిచూసుకోవాలని కోరారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 34 పరీక్ష కేంద్రాలను కలిపి 9 రూట్లుగా విభజించడం జరిగిందని, దీనికి రూట్ అధికారులుగా సీనియర్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు పోలీసు అధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి కాపీయింగ్ జరగకుండా తనిఖీ కోసం ప్రత్యేకంగా ఆయా శాఖల ద్వారా మనుషులను ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహించే 16వ తేదీన అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లు అనుమతించడం జరగదని, ఎవరైనా మొబైల్ తీసుకువస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రం ఆవరణలోకి మీడియాకు అనుమతి లేదని కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహించే రోజు విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి తరఫున ప్రాథమిక చికిత్స ఏర్పాట్లు చేయాలని, టిఎస్ఆర్‌టిసి ద్వారా మరిన్ని బస్సులు నడపాలని, ప్రత్యేకించి ప్రభుత్వ మెడికల్ కళాశాల పరీక్ష కేంద్రానికి బస్సు ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. లైజన్, సహాయ లైజన్ అధికారులు విధులు, పరీక్ష కేంద్రాలలో ఫర్నీచర్, తదితర అంశాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు వివరించారు. అడిషనల్ ఎస్పీ రాములు మాట్లాడుతూ గ్రూప్ -1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు చేపట్టే బందోబస్తు వివరాలు తెలియజేశారు. ఆర్టీఓ అనిల్‌కుమార్, జిల్లా అధికారులు, లైజన్ ఆఫీసర్లు, సహాయ లైజన్ ఆఫీసర్లు, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులు, తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## భారత్ జోడోయాత్రలో భాగస్వాములు కావాలి
### - సేవాదళ్‌కు వందేళ్ల చరిత్ర - కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్యం

**మహబూబ్‌నగర్, అక్టోబరు 7 ప్రభాత వార్త :** రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్రలో సేవాదళ్ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్యం అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి జిల్లా సేవాదళ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్యం మాట్లాడుతూ సేవాదళ్‌కు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. సేవాదళ్‌లో పనిచేయడం గౌరవంగా భావించాలన్నారు. ఈనెల 24న రాహుల్‌గాంధి భారత్ జోడోయాత్ర రాష్ట్రంలోని మక్తల్‌లో ప్రవేశిస్తుందని, ఈ యాత్రలో సేవాదళ్ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. యాత్రలో సేవాదళ్ కార్యకర్తలే ఫ్లాగ్ హోల్డర్‌గా ఉంటారని అన్నారు. తెలంగాణలో యాత్ర ముగిసే వరకు కనీసం 200లకు పైగా సేవాదళ్ కార్యకర్తలు యాత్ర వెంట ఉండాలని కోరారు. యాత్రలో పాల్గొనే వారి సేవాదళ్ కార్యకర్తల వివరాలను టిపిసిసికి పంపిస్తామని తెలిపారు. రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అన్వర్‌పాషా మాట్లాడుతూ రాహుల్‌గాంధి భారత్ జోడో యాత్రలో ఉమ్మడి జిల్లా నుండి 150 మంది పాల్గొంటారని, ఈ మేరకు అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్‌పాషా, సలహాదారులు సుభాష్ ఖత్రి, జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అబుబకర్, నాయకులు సురేష్, జమాల్, ఇర్షాద్, వెంకటలక్ష్మి, లోక్‌నాథ్, అంతయ్య, సులోచన, యూసుఫ్, వసంత్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రూ. ఒక లక్ష విరాళం అందజేసిన పెద్దూరు గ్రామ ఆసరా పెన్షన్ లబ్దిదారులు



విరాళం అందజేస్తున్న ఆసరా పెన్షన్ లబ్దిదారులు

**తెల కపల్లి,అక్టోబరు 7 ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీకి భారీ విరాళం రూ. 1,01,116లు ఆసరా పెన్షన్ లబ్దిదారులు అందజేశారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన ఆసరా పెన్షన్ లబ్దిదారులు టిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జాతీయ రాజకీయాలకు వెళ్తున్న సందర్భంగా వారికి మద్దతుగా నిలిచారు. వారు ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీకి శుక్రవారం రూ. 1,01,116లు విరాళం అందజేసినట్లు గ్రామ సర్పంచ్ శైలజ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అందించే సమర్థత, నేర్పు ఉన్న దమ్మున్న నాయకుడు సీఎం కెసిఆర్ అని దేశ రాజకీయాలలో సఫలీకృతుడు కావాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. దేశ భవిష్యత్తు కోసం, దేశాభివృద్ధి కోసం సీఎం కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా మేమంతా ఆయన వెంటే ఉంటామని, ఆయనకు మద్దతు తెలుపుతామని, ఆయన అడుగులో అడుగై నడుస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శైలజ భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి ఈదుల నరేందర్‌రెడ్డి, ఎంపిటిసి ఎం. లింగమయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8,9తేదీల్లో నారాయణపేటలో జరుగు పీఓడబ్ల్యూ 7వ రాష్ట్ర మహాసభలను విజవంతం చేయండి



ప్రగతిశీల మహిళా సంఘాల రాష్ట్ర 7వ మహాసభల గోడపత్రికను విడుదల చేస్తున్న మహిళలు

**అమరచింత, అక్టోబర్ 07 ప్రభాత వార్త:** అమరచింత మండలం నందిమల్ల గ్రామం 4వ వార్డు కాలనీలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 7వ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరింపజేస్తూ ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి, మహిళా సంఘం, గ్రామ పీడబ్ల్యూ నాయకురాలు వెన్నెల మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో అక్టోబర్ నెల 8,9 తేదీల్లో రాష్ట్ర 7వ మహాసభలు జరుగుతున్న సందర్భంగా 8వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో మహిళా ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభ, సభలకు ముఖ్యవక్తలుగా సామాజిక విశ్లేషకులు దేవి, సీసీఎంబి ప్రముఖ శాస్త్రవేత్త చందన చక్రవర్తి, రాష్ట్ర అధ్యక్షులు కె.రమ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి.నారాయణమ్మ, నాయకులు సీపీఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం.కృష్ణ, జిల్లా కార్యదర్శి బి.రాము, పీడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి హాజరవుతున్నారని తెలిపారు. సమాజంలో సగభాగమైన స్త్రీల వివక్షత అణచివేత అసమానత పురుషాధిపత్యం కొనసాగుతున్నాయన్నారు. విద్యలోనూ ఉద్యోగాల్లోనూ బాధ్యతను నిర్వహణలోనూ పురుషులతో పాటు సమానంగా పోటీపడుతున్న స్త్రీని ఇంకా చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అత్యాచారాలు,హత్యలను వేధింపులను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మహిళలు పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చారు. స్త్రీ స్వేచ్ఛ స్వాతంత్ర్య విముక్తి జరగాలంటే వర్గ వైశాల్యాలు లేనటువంటి సొంత ఆస్తి లేనటువంటి సమాజాన్ని సమ సమాజం స్త్రీలకు సమాన హక్కులు సమాజం కోసం పోరాడాలని దీనికై మహిళలు చైతన్యవంతంగా ఐక్యంగా వర్గపోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం నాయకురాలు భాగ్యశ్రీ, బుజ్జమ్మ, కిష్టమ్మ, చెన్నమ్మ, సునీత, శాంతమ్మ, మరియమ్మ, బాగ్యమ్మ, లక్ష్మి,అయ్యప్ప, పాల్గొన్నారు.

## కిడ్ని వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దువ్వాసి బాలచంద్రయ్య గత కొన్ని రోజుల నుంచి కిడ్ని వ్యాధితో బాధపడుతున్నారు. ఇట్టి విషయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తన వంతు సహాయంగా రూ.5వేలను సమకూర్చడంతో శుక్రవారం బాలచంద్రయ్యను ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, దుబ్బల వెంకటయ్య, కొండలులు పరామర్శించి అందించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, జగన్, శ్రీశైలం, యాదయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి వారికి ఏడు తులాల బంగారం వితరణ



వెంకటేశ్వరస్వామి వారికి ఏడు తులాల బంగారం సమర్పిస్తున్న దృశ్యం

**కెటిదొడ్డి, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కొండపై వెలిసిన శ్రీశ్రీ పాగుంట లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రాయచూర్ జిల్లా (గాజులపాడు) గ్రామానికి చెందిన శేషిరెడ్డి ఏడు తులాల బంగారాన్ని బహూకరించారు. శుక్రవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్వాహకులు పురందర్‌కుమార్‌కు అందజేయగా వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు వెంకటేశ్వర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, పద్మారెడ్డి, పాపిరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అనిరుద్‌రెడ్డి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మండలంలోని పల్లుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని జాటావత్ డాక్య తండ్రి మాల్య (60) అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని జడ్చర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జనంపల్లి అనిరుధ్‌రెడ్డికి తెలియజేయగా అనిరుధ్ వెంటనే స్పందించి జాటవత్ డాక్య మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాజాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాతవత్ వెంకట్‌నాయక్, కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా బాధిత కుటుంబానికి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో రాజాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాతవత్ వెంకట్‌నాయక్, రెక్యా, జానీసింగ్, ధనరాజ్, రవి, రాజు, హనుమంతు, గోవింద్, హతిరాం, రవి, పలుగుతండా, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..



పూర్వ విద్యార్థులు సన్మానం చేస్తున్న దృశ్యం

**వీపనగండ్ల,అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోవర్ధనగిరి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో శుక్రవారం 1999-2000 సంవత్సరం పూర్వ విద్యార్థులు సమ్మేళన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్,రాంప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ఆ సంవత్సరాలలో అభివృద్ధి చేసిన పనుల గురించి ఆ నాటి విద్యార్థులు నేడు మాతో సమానంగా ఒక స్థాయిలో ఎదిగాగారన్నారు. మీరు ఇప్పుడున్న కాలంలో బిజీగా ఉన్న మీ కూతుళ్లకు, కుమారులకు గాని రోజుకు ఒక గంట టైమ్ ఇచ్చి వారు ఏవిధంగా ఎదిగే విధంగా సూచనలు వారి పిల్లలకు తెలపాలని రకరకాల సూచనలు తెలిపారు. పాఠశాలకు అభివృద్ధి చేసిన విషయాలు అప్పటి జ్ఞాపకాలను గురించి మాట్లాడారు. అనంతరం ప్రభాకర్, రాంప్రసాద్, వెంకటేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులకు మరియు అప్పటి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి కి శాలువా కప్పి పూలమాల వేసి గిఫ్ట్ ఇచ్చి వారికి 1వతరగతి నుండి 7వ తరగతి బ్యాచ్ 1999-2000 సంవత్సరం లోపు చదువుకున్న విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, గంగాధర్, వ్యాంసుందర్ గౌడ్, శివుడు, రాముడు, రాజు, మద్దిలేటి, బాల నారాయణ, భారతి, కల్పన, గజ్జలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గట్టుకాడిపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు..



ఆలయ ఆవరణంలో వెంకటేశ్వర స్వామి భక్తులు

**ఖిల్లాఘణపురం, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గట్టుకాడిపల్లి అంజనగిరి క్షేత్రంలో శ్రీఅలివేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి నెల 7వ తేదీన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకునే విధంగానే పేదల పెన్నిధి అయిన గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ని వందలాది మంది భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి భక్తులు సహకరించాలని పలువురు భక్తులు ఆకాంక్షించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ డి. హరిచందన దాసరి



మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

**నారాయణపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** అక్టోబర్ 14న రాష్ట్ర మున్సిపల్, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నారాయణపేట జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డి. హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డితో కలిసి శింగారం చౌరస్తాలో నిర్మించనున్న నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ స్థలాలను పరిశీలించారు. దాదాపు 53 ఎకరాలలో కలెక్టరేట్, ఎస్పీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనకు కల్వకుంట్ల తారకరామరావు ఈనెల 14న విచ్చేసి శంకుస్థాపన చేయనున్నారని కార్యక్రమానికి ఏర్పాట్లు సజావుగా చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, ఆర్డీఓ రామచందర్‌నాయక్, ఎస్సీ ఆర్‌అండ్‌బి ఎం నర్సింగం, ఆర్‌అండ్‌బి డిఇ రాములు, తహసిల్దార్ దానయ్య, మున్సిపల్ కమిషనర్ సునిత, ఏఈ మహేష్ పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌కు నిలకడగా నీటిమట్టం

- 5 షెట్టర్లు తెరచి దిగువకు నీటి విడుదల
- పూర్తి స్థాయికి చేరిన నీటి నిల్వ
- కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టుకు నీటి సరఫరా



కోయిల్‌సాగర్ 5 ప్రాజెక్టు షెట్టర్లను తెరచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

**దేవరకద్ర రూరల్, అక్టోబరు 07 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో శుక్రవారం నీటిమట్టం నిలకడగా ఉంది. కోయిల్‌సాగర్‌కు వరద ఉధృతి పెరుగడంతో గురువారం ప్రాజెక్టు 5 షెట్టర్లను ఫీటున్నర ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. అయితే ప్రాజెక్టులో నీటిమట్టం నిలకడగా ఉండటంతో ఆ నీటి విడుదల అలాగే కొనసాగిస్తున్నారు. వరద నీరు గణనీయంగా ప్రాజెక్టులోని వచ్చి చేరుతుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టులోని వచ్చి చేరే నీటి ఉధృతి పెరుగుతుంది తప్ప తగ్గడంలేదు. అయితే ఈ ఏడాది ఇంత పెద్ద మొత్తంలో షెట్టర్లను తెరువడం అదే రెండవసారి. ప్రాజెక్టుకు 13 షెట్టర్లు ఉన్నాయి. అయితే ముందు జాగ్రత్తగా ఈ షెట్టర్లను తెరిచారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి అంచనాలకు మించి వచ్చి చేరుతుంది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వస్థోమత 32 ఫీట్లు. ప్రస్తుతం దానికి సమానంగా ప్రాజెక్టులో నీరు 32 ఫీట్లకు వచ్చి చేరింది. అయితే ప్రాజెక్టు నీటిమట్టం పూర్తి స్థాయికి చేరడంతో ప్రాజెక్టు షెట్టర్లను సంబందిత అధికారులు తెరచి నీటిని అలాగే విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంచనాలు పెద్దవాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో వచ్చి చేరడం అలాగే కొనసాగుతూనే ఉంది. దీంతో ప్రాజెక్టులో త్వరగా నీటి స్థాయి పెరుగుతుంది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంతో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్ధులను చేస్తుంది. ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనువిందు చేసే నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి పెద్ద మొత్తంలో నీరు వచ్చి చేరిందని తెలుసుకున్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.



బండర్‌పలికల వద్ద ఉరకలేస్తున్న నీరు

**ఆయకట్టుకు కొనసాగుతున్న నీటి సరఫరా..** కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి,ఎడమ కాలువల ద్వారా గత కొన్ని రోజులుగా ఆయట్టుకు నీటి సరఫరా కొనసాగుతూనె ఉంది. ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఆయకుట్టకు నీటి సరఫరాను అలాగే కొనసాగిస్తున్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు షెట్టర్‌ను తెరువడంతో బండర్‌పల్లి వాగు ఉధృతి గణనీయంగా పెరిగింది. వాగు నిండా నీరు వెళ్తుంది.

## పేద విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల కోసం ఆర్థిక సహాయం

**చిన్నచింతకుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంఆర్ రామరాజు కుమారుడు ఎంఆర్ రామకృష్ణ కొండన్న కుమారుడు జి. నిచల్ ఐఐటి, ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం ల్యాప్‌టాప్‌లు కావాలని మండల తహసిల్దార్ జె. సువర్ణరాజును ఆర్థిక సహాయం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరడం జరిగింది. అడిగిన వెంటనే ఆయన స్పందించి హైదరాబాద్‌కు చెందిన కడకుంట్ల శ్రీనివాసరావు రూ. 30 వేలు, జె. సుశాంత్‌రాజ్ రూ. 20 వేలు మొత్తం రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించడంతో తహసిల్దార్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మీరు పై చదువులు చదువుకుని భవిష్యత్తులో ఇతర పేద విద్యార్థులకు కూడా ఆర్థిక సహాయం చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పేద విద్యార్థుల పట్ల ఆర్థిక సహాయం చేసి ప్రోత్సహించిన తహసిల్దార్ జె. సువర్ణరాజును గ్రామ సర్పంచ్ జె. మోహన్‌గౌడ్, జి. యోన, ముక్తార్, రిటైర్ట్ టీచర్ సి. ప్రకాశం, జి. మోష, ఎస్. శేఖర్, సి. యాకోబు, వార్డు మెంబర్లు ఎస్. ఎర్రన్న, శారమ్మ, దావీదు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ జి. ఫిలోగు, రాజు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.





రామకృష్ణ, జి.నిఖిల్ విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేస్తున్న తహసిల్దార్

## సర్పంచును సస్పెండ్ చేసిన కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 7 ప్రభాతవార్త :** హన్వాడ మండలం పులుపోనిపల్లి గ్రామ సర్పంచ్ కోస్గి శ్రీనివాసులును జిల్లా కలెక్టర్ వెంకట్రావు సస్పెండ్ చేశారు. గ్రామానికి చెందిన కృష్ణయ్య అనే వికలాంగుడిని కాలితో తన్నిన సర్పంచ్‌పై వేటు వేస్తు కలెక్టర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. వికలాంగుడు అని చూడకుండా కాలితో తన్నిన సర్పంచ్‌పై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగ్నిజబుల్ సెక్షన్లు ఉన్నందున వికలాంగుడిపట్ల క్రూరంగా వ్యవహరించిన విషయాన్ని సుమోటోగా తీసుకుని సర్పంచ్‌ను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ వెంకట్రావు పేర్కొన్నారు. ఈ కేసు విచారణకు మహమబూబ్‌నగర్ ఆర్డీవో అనిల్‌కుమార్‌ను విచారణ అధికారిగా నియమించారు.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాహాయం



విష్ణు కుటుంబానికి ఆర్థిక సాహాయం అందజేస్తున్న పాన్‌గల్ పోలీసు సిబ్బంది.

**పాన్‌గల్, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విష్ణు కుటుంబానికి పాన్‌గల్ పోలీసులు బాసటగా నిలిచారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కలిసి పోగు చేసిన రూ.20వేల నగదును శుక్రవారం మృతుడు హోంగార్డు విష్ణు కుటుంబసభ్యులకు అందజేసీ తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విష్ణు మృతి చెందడం పట్ల సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నగదు అందజేసిన వారిలో హాజీ బాబ, అంజి, నరసింహ, తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని బాల్‌రాంనగర్ కాలనీకి చెందిన పర్శపాకుల వెంకటేష్ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదర్చారు. మృతుని కుటుంబాన్ని పార్టీ పరంగా అన్ని విధాల అదుకుంటానని భరోసానిచ్చారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మారోజు మధు, ఖాదర్, శ్రీకాంత్‌రెడ్డి, చిరంజీవి, శేఖర్, రాజు, నేరటి శేఖర్, ఆంజనేయులు, రాము, నాని, శ్రీను, పుస్తకాల రాహుల్, దామోదర్‌రెడ్డి, సైదులు యాదవ్, ఆంజనేయులుయాదవ్, శేఖర్, గణేష్, రాజు, హసన్ తదితరులు ఉన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## సరళసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ప్రాజెక్టు దగ్గర భద్రత ఏర్పాట్లు చేపట్టాలి
- అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 07 ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు సరళాసాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని అదనపు కలెక్టర్ ఆధీధ్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మదనాపురం మండల సరళాసాగర్ ప్రాజెక్టును పరిశీలించి నీటి ప్రవాహం గురించి ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు వద్ద భద్రత ఏర్పాటు చేయాలని ప్రాజెక్టు చూడడానికి వచ్చే ప్రజలకు సూచనలు చేయాలని అన్నారు. అనంతరం శంకరంపేట గ్రామపంచాయితీని సందర్శించి పారిశుద్య పనులు గురించి ఆరా తీశారు. గ్రామంలో కురుస్తున్నందున పారిశుద్య పనులు చేయాలని అంటురోగాలు రాకుండా దోమలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీల్చిఇ పౌష్టికాహార పంపిణీ గురించి అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ డిప్యూటీ ఈఈ, ఏఈ, ఎంపీడీఓ, ఏపీఓ, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సరళాసాగర్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న అదనపు జేసీ ఆశీశ్ సంగ్వాన్

## దొడగుంటపల్లి ఊరచెరువుకు వెంటనే తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతాం

### ఇరిగేషన్ ఎస్‌ఈ సత్యశీల రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి

**పెద్దమందడి,అక్టోబర్ 07 ప్రభాతవార్త:** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ఊర చెరువు కు గండిపడి బుధవారం రాత్రి తెగిపోయిన విషయం తెలిసిందే గురువారం రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధికారులతో కలిసి చెరువు కట్టను పరిశీలించారు. వెంటనే మరమ్మత్తు చేసి ఈ సీజన్ లో సాగు చేసిన వరి, వేరుశనగ పంటలకు సాగునీటి డోక లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు శుక్రవారం ఇరిగేషన్ ఎస్‌ఈ సత్యశీల రెడ్డి, ఎంపీపీ మేఘారెడ్డి, స్థానిక దొడగుంటపల్లి గ్రామ రైతులు, నాయకులు మరోసారి చెరువు కట్టను పరిశీలించారు. తెగిపోయిన కట్ట దగ్గర కొలతలు తీసుకున్న అధికారులు వెంటనే తాత్కాలిక మరమ్మత్తు చేపట్టి ఈ సీజన్ లో చెరువులో నీటిని నిలిపి చెరువు కింద సాగు చేస్తున్న 280 ఎకరాలకు సాగునీరు అందిస్తామని వారు రైతులకు భరోసా ఇచ్చారు. ఎండకాలంలో చెరువుకు పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేస్తామని ఎస్‌ఈ తెలిపారు. ఎస్‌ఈ డీఈ మోహన్, ఏఈ రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ మహిమూద్, తదితరులు ఉన్నారు.



చెరువు కట్ట దగ్గర రైతులతో మాట్లాడుతున్న ఎస్‌ఈ సత్యశీల రెడ్డి, ఎంపీపీ మేగారెడ్డి

## పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువులకు నష్టపరిహారం చెల్లింపు

**అచ్చంపేట అర్బన్,అక్టోబరు 7 ప్రభాతవార్త :** పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువులకు సంబంధించిన నష్ట పరిహారం చెక్కులను అమ్రాబాద్ మండల కేంద్రంలోని అటవిశాఖ కార్యాలయంలో శుక్రవారం సార్లపల్లి గ్రామానికి చెందిన మెడమోని తిరుపతయ్యకు నష్టపరిహారంగా రూ. 10వేల చెక్కును అందజేయడం జరిగిందని ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ప్రభాకర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎవరి పశువులనైనా పెద్దపులి చంపినట్లయితే వెంటనే సంబంధిత బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందిస్తే పంచనామా చేసి నెల రోజుల్లో పరిహారం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ పర్వతాలు, ఎఫ్‌బిఓ శ్రీకాంత్, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.



నష్టపరిహారం అందజేస్తున్న అటవిశాఖ అధికారులు

## అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ



పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్

**కొత్తకోట, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మున్సిపలిటీకి చెందిన గార్దుల కుక్కన్న (60) ను శుక్రవారం మాజీ జడ్పీటీసీ సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ పరామర్శించి పార్థవదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. వెంట మున్సిపల్ చైర్మెన్ బీసం జయమ్మ, మాజీ వార్డు సభ్యులు సుభాష్, రాములు యాదవ్ ఉన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం..

### - మంత్రి నిరంజన్ రెడ్డిని సన్మానించిన గోపాలమిత్ర సంఘం

**వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 07 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ పనిచేస్తున్న గోపాల మిత్రుల కు 30% పీఆర్సీ వర్తింప జేస్తూ ప్రభుత్వం ఉత్వర్వు లు జారీ చేసిన నేపథ్యంలో గోపాల మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు జిల్లా గోపాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం 2014 సంవత్సరంలో రూ.8,500 వేల జీతం పెంచిందని, ఇటీవల ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా 30% పీఆర్సీ ని పెంచుతూ జీఓ విడుదల చేయడం సంతోషకరంగా ఉందన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని శాలువాపూలమాలతో సన్మానించారు. సీఎం కేసీఆర్, మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా గోపాల మిత్ర సంఘం మద్దిలేటి, ఉపాధ్యాక్షులు తిరుపతి నాయక్, నాయకులు నరేందర్, ఆయా మండలాలకు చెందిన గోపాలమిత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్, మంత్రులు నిరంజన్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న గోపాలమిత్ర సంఘం సభ్యులు

## బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

### టీఆర్ఎస్ అలసత్వ పనులతో ప్రజలకు ఇబ్బందులు మాజీ మంత్రి చిన్నారెడ్డి

**ఖిల్లాఘనపురం, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నూతన రైస్ మిల్ దగ్గర మమబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రదాన రహదారి దగ్గర నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పక్కనే తాత్కాలికంగా నిర్మించిన బ్రిడ్జి గత రెండు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొట్టుకుపోయి మండల కేంద్రం నుండి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి రాకపోకలు నిలిచిపోవడం పట్ల శుక్రవారం మాజీ మంత్రి చిన్నారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గుత్తేదారులు నిర్లక్ష్యంగా పనులు చేపట్టడం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పనులు నత్తనడకన నడవడంతో తాత్కాలిక రోడ్డులో నాణ్యతలోపించడంతో పూర్తిగా బ్రిడ్జి కొట్టుకుపోయిందని అన్నారు. గ్రామాల్లోని చెరువులకు గండ్లు పడిన పట్టించుకునే నాధుడే కరువైయ్యాడని అన్నారు. రైతుల పంటలు మునిగిపోయి తీవ్ర నష్టం జరిగిందని గుర్తు చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ గా మార్చడం పట్ల సీఎం కేసీఆర్ చేతగాని తనాన్ని మాజీ మంత్రి ఎద్దేవ చేశారు. ప్రజాక్షేత్రంలో టీఆర్ఎస్ పార్టీకి భంగపాటు తప్పదని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు గంజాయి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్న యాదవ్, లింగస్వామి,అజీమ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.



నాసిరకం బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

## యువకులు నచ్చిన మార్గంలో రాణించాలి

### - రాజాపూర్ సర్పంచ్ బచ్చిరెడ్డి



పూజా కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్

**రాజాపూర్,అక్టోబరు 7 ప్రభాతవార్త :** నేటి పోటీ ప్రపంచంలో ప్రతి యువత తనకు నచ్చిన మార్గంలో రాణిస్తూ పలువురు మన్ననలు పొందాలని రాజాపూర్ గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కప్పెరి బచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ పాడిన పాటను ఆయన ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో రాజాపూర్ గ్రామ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు హన్మగళ్ల నరసింహులు కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో వనపర్తి నరహరి, వనపర్తి సత్తయ్య, డబ్బు నరసింహులు, వెంకట్‌రాజు, జడ్చర్ల ఆర్‌కె మ్యూజిక్ ఛానల్ ప్రొడక్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**పెబ్బేరు రూరల్, అక్టోబర్ 07 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి అంగన్వాడీ చిన్నారుల యొక్క పెరుగుదలలను సరైన పోషకాలను చిన్నారులకు అందించాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. అదేవిధంగా జాతీయ రహదారి 44పై హరితహారం లో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. వాటికి సరైన విధంగా రక్షణ కల్పించి మొక్కలు ఏపుగా పెరిగేటట్టు సరైన చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు. రంగాపురం గ్రామ సర్పంచ్ గట్టయ్య తో పాటు మండల పంచాయితీ అధికారి రోజా, ఉపాధిహామీ ఏపీఓ, పంచాయితీ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.



స్థలం పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - మండల కేంద్రం, వడ్డెమాన్ గ్రామాల మధ్య నిలిచిన రాకపోకలు



ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు



ప్రమాద హెచ్చరిక సూచనగా ఎర్రజెండాలు ఏర్పాటు చేసిన పోలీస్ సిబ్బంది

**చిన్నచింతకుంట, అక్టోబరు 7 ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వాగులు, వంకలు వరద నీటితో పోటెత్తడంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సువర్ణరాజు, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డిలు కోరారు. వర్షాల కారణంగా ఎగువ నుంచి వస్తున్న భారీగా వరద నీరు కోయిల్‌సాగర్ ప్రాజెక్టులోకి చేరుకోవడంతో ఆరుగేట్లు ఎత్తి కిందికి వరద నీటిని విడుదల చేయడంతో మన్నెవాగు, ఊకచెట్టువాగులోకి వరదనీరు భారీగా చేరుకోవడంతో చెక్‌డ్యామ్‌లు అలుగులు పారుతూ జలకళను సంతరించుకున్నాయి. ఇటు చిన్నవడ్డెమాన్, అటు పర్కాపూర్ సమీపంలోని మన్నెవాగుకు వరదనీరు భారీగా రావడంతో మండల కేంద్రం చిన్న వడ్డెమాన్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చిన్నచింతకుంట, ఎదులాపూర్, మద్దూరు గ్రామస్తులు జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు అల్లిపూర్ మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు. మండల కేంద్రంలో పనుల నిమిత్తం వచ్చే చిన్న వడ్డెమాన్, పెద్ద వడ్డెమాన్, నెల్లికొండి, దమగ్నాపూర్ తదితర గ్రామాల ప్రజలు దేవరకద్ర మీదుగా అల్లిపూర్ గ్రామం నుంచి మండల కేంద్రానికి వస్తున్నారు. వర్షాల కారణంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు మట్టి ఇళ్లలో ఉండరాదని స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ సచివాయాలలో నివాసం ఉండాలని అధికారులు సూచించారు. వాగులు వరదనీటితో పోటెత్తుతున్న నేపథ్యంలో యువకులు వరద నీటిలో దిగేందుకు ప్రయత్నం చేయరాదని, ఎవరైనావెళితే కఠినచర్యలుతప్పవని అధికారులు హెచ్చరించారు.

## పాన్‌గల్ జర్నలిస్టు రమేష్ రావును పరామర్శించిన మంత్రి సింగిరెడ్డి

**పాన్‌గల్,అక్టోబర్ 07 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు రమేష్ రావు ను శుక్రవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. గత నెల రోజుల క్రితం విధి నిర్వాహణలో ప్రమాదవశాత్తు కింద పడి కాలికి గాయమై చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మంత్రి నిరంజన్ రెడ్డి రమేష్ రావు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కాలుగాయం తగ్గేదాక ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మంత్రి వెంట వనపర్తి మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్, పాన్‌గల్ మాజీ ఎంపీటీసీ రాంచందర్ యాదవ్, తదితరులు ఉన్నారు.